క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా కాళేశ్వరం గ్రామానికి చెందిన నారా గణేశ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పోస్టుఆఫీస్‌కు సంబంధించి ఏమైన సమస్యలు, సేవలకు సంబంధించి అందుబాటులో ఉంటానన్నారు.

కొమురవెల్లి మల్లన్న కల్యాణం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ కాలనీలోని కొమురవెల్లి మల్లికార్జున ఆలయంలో స్వామివారి కల్యాణమహోత్సవం మంగళవారంఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు యాదవ్ దంపతులు నూతన వస్త్రలను, బోనం గొల్ల కేతమ్మ తరుపున అందజేశారు. కొండమళ్ల ఉమా వెంకన్న దంపతులు మల్లన్న తరుపున నూతన వస్త్రాలు అందజేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షులు అల్లంల చంటి, ప్రధాన కార్యదర్శి వంగపండ్ల రవి, అంతటి సమ్మయ్య, అల్లంల మహేష్, అంతటి వేణు, అంతటి దేవేందర్, అంతటి నరేందర్, వసంత ఉమేష్, అంతటి రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణం

మండల కేంద్రంలోని శ్రీ అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వీరభద్రుడి భద్రకాళి ఉత్సవాలను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



రేగొండ: మండలంలోని లింగాల గ్రామానికి చెందిన పేరాల శ్రీనివాస్ పరకాల వెళ్తున్న క్రమంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వివరాలు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించారు. కాగా, బాధితునికి ట్రైనీ ఎస్సై దివ్య బుధవారం ఫోన్ అందజేశారు. మండలంలో ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కాటారం: మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగనవేణి శ్రీనివాస్(50) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. గత నవంబర్ 22న భూపాలపల్లి నుంచి బొలేరో వాహనంలో ఇంటికి వస్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయమవగా వరంగల్‌లోని ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

యూరియా కొరత.. రైతుల కలత

- యాసంగిలో అన్నదాతల ఇక్కట్లు
- ఆందోళనలో రైతులు



రామన్న గూడెంలో సాగు చేస్తున్న మొక్కజొన్న

రేగొండ: యాసంగి సాగును ప్రారంభించిన రైతులకు యూరియా కొరత తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. పంటలకు అవసరమైన ఎరువులను రైతులకు సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు ఎరువులను సకాలంలో వేయకపోవటంతో దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు వాపోతున్నారు. అధిక వర్షాలకు వానాకాలంలో సాగు చేసిన పత్తి పంట దెబ్బతిని దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయి పత్తి స్థానంలో యాసంగిలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 4200 ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. అంతేకాకుండా యాసంగిలో సుమారు 2 వేల ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. ఈ సాగు విస్తీర్ణం ఇంకా పెరిగే అవకాశం ఉంది. యాసంగిలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలకు 1500 టన్నుల యూరియా అవసరం ఉంది. మండలంలో మొక్కజొన్న పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుండటంతో యూరియా అవసరం పెరిగింది. అధికారులు పంటకు అవసరమైన సమయంలో ఎరువులను అందించలేకపోతున్నామని రైతులు ఆరోపిస్తున్నారు.

రెండు మండలాలకు ఒకటే సొసైటీ

రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలకు ఒకటే సొసైటీ ఉంది. రేగొండ మండల పరిధిలో 23 గ్రామాలు, కొత్తపల్లిగోరి మండలంలో 14 గ్రామాలు ఉన్నాయి. మండలంలో ఉన్న ఎరువుల డీలర్లకు యూరియా సరఫరా నిలిపి వేయటంతో రైతులు సొసైటీకు వచ్చే యూరియా పైనే ఆధార పడాల్సి వస్తుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి 220 టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయింది. మండలంలోని సొసైటీ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండటంతో సొసైటీకి వచ్చే యూరియా అందుబాటులో ఉన్న రైతులకు మాత్రమే దొరుకుతున్నది. పంటలపై వాడే ఎరువుల కంటే రెండింతలు ఎక్కువగానే ఎరువులను రైతులు పంటలపై ఉపయోగిస్తారు. యూరియా కొరతతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతున్నారు.

కొరత నివారించాలి



అధికారులు యూరియా కొరతను నివారించాలి. పంటలకు సకాలంలో ఎరువులను అందించలేకపోతే పంటల దిగుబడి తగ్గుతుంది. అదును తప్పిన తరువాత ఎరువులను వేసిన ఆర్థికంగా నష్టం తప్ప ప్రయోజనం ఉండదు. యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

-జంగేటి సంజీవ్ రైతు, రామన్నగూడెం

కొరత లేకుండా చూస్తాం..



యాసంగిలో సుమారు 1500 టన్నుల యూరియా అవసరం ఉంటుంది. సొసైటీ పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉండటంతో ఇబ్బంది కలుగుతుంది. పంట స్టేజీని బట్టి చివరి వరకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించేందుకు కృషి చేస్తాం.

- పెద్ది వాసుదేవ రెడ్డి, ఏఓ, రేగొండ

పెరిగిన వినియోగం..

గత ఏడాదితో పోల్చితే మండలంలో యూరియా వినియోగం పెరిగింది. ఎరువులపై సబ్సిడీ ఎత్తివేయడంతో యూరియా ధరకు, మిగతా ఎరువుల ధరకు వ్యత్యాసం భారీగా ఉంది. పెరిగిన ధరలతో కాంప్లెక్స్ ఎరువులు కొనలేక, పైరుకు ఏదో ఒక ఎరువు వేయాలని రైతులు యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు. పంటలకు సరైన సమయంలో ఎరువులను వేయకపోతే దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

- బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సంపత్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న గీససంపత్

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలని విస్మరించిందని బీజేపీ అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలకావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల కు ఇచ్చిన హామీలని అమలుపరచని రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసి గెలిచిన టువంటి రేవంత్ సర్కారు సైతం నియంత పోకడలను అవలంభిస్తుందన్నారు. భూమాతను ప్రారంభించి పోడు భూములు, లావాను భూములకు పట్టాలిచ్చి రైతుల ఆదుకోవాలని పేర్కొన్నారు. పట్టణంలో ప్రధాన రహదారి అగమ్య గోచరంగా తయారై వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడి ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంద న్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలపై చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, రాజు నాయక్, నాంపల్లి కుమార్, తాటి కంటి రవికుమార్, సేనాపతి, వాసి కంటి రవి, రాథోడ్ బాబురావు, భిక్షపతి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో వేడుకలు



జ్యోతి వెలిగిస్తున్న పూజారులు

కాటారం: సంక్రాంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ ఆనందధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అయ్యప్ప మాల ధారణ భక్తులు మకర జ్యోతి కార్యక్రమం నిర్వహించి, పదునెట్టాంబడి మెట్లపై దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు అశోక్‌గుప్త, ఆలయ పురోహితుడు గుండు భానుప్రసాద్‌శర్మ, ఆలయ ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణరావు, గురుస్వాములు మద్ది నవీన్, పెండ్యాల రంజిత్, పసుల రాంచంద్రం, భక్తులు చీమల రాజు, ముస్కమల్ల సత్యం, చీమల సందీప్, ఎడ్ల సతీశ్, గద్దె రవి, సింగిరెడ్డి మధు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

- ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య



నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను దుర్గం రమణయ్య, మేడారం జాతర మాజీ చైర్మన్లు లింగయ్య, రేగ నరసయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. కాటాపూర్ పరిధిలోని ఎంపీటీసీల సమన్వయ కమిటీలో రంజిత్, దానుక నర్సింగారావు, తడక సాయి, వహీద్ ,ఇందారపు లాలయ్య, మైపతి లక్ష్మీ నర్సయ్య, సాయిరి లక్ష్మీ నర్సయ్య, అప్పాజీ రతన్, తాటి శ్రీను బీరెల్లి ఎంపీటీసీ సమన్వయ కమిటీగా బాసాని రామకృష్ణ, నూశెట్టి రాము ,బక్క శ్రీను, మెస్సు శ్రీను, పెనక విశ్వనాథం ,బాడిష శంకర్ ,ఇర్ప విష్ణు, ఇర్ప ప్రసాద్ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాసరెడ్డి, దిడ్డి మోహన్‌రావు, ముండ్రాతి రాజమౌళి, మండల సమన్వయ కమిటీ సభ్యులు బోయిన కొమరయ్య, జీడి బాబు పాల్గొన్నారు.

అన్నంపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

- పోరిక గోవింద్‌నాయక్



మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

ములుగు: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న పంచాయతీలలో భాగంగా అన్నంపల్లి గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అన్నంపల్లి గ్రామ ప్రజలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నంపల్లి గ్రామం ఇప్పటివరకు జగ్గన్నపేట పంచాయతీలో ఉందని గ్రామంలో దాదాపుగా 530 జనాభా, 360 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గ్రామానికి ములుగు పట్టణానికి 04 కిటోమీటరల్లు, జగ్గన్నపేటకు 04 కిలోమీటర్ల దూరంలో ఉందని ప్రజలు గ్రామపంచాయతీకి వెళ్లాలంటే దూర భారంగా ఉందని, రేషన్ సరుకుల కోసం వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉందన్నారు. గ్రామపంచాయతీలో ఏదైనా సమావేశం నిర్వహిస్తే సమాచారం అందడంలేదని, అందినా సకాలంలో చెరుకోలేక పోతున్నామని దీనివల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి పథకాలు అందని పరిస్థితి నెలకొందన్నారు. కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం నూతనంగా పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటగా అన్నంపల్లిని గ్రామపంచాయతీగా చేస్తున్నామని మళ్లీ కొత్తగా తెరపైకి వచ్చిన గుంటూరుపల్లి గ్రామాన్ని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేస్తున్నామని అనడంతో అన్నంపల్లి ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న, పొద్య చంటి, రాజు, రవీందర్, గోపి సింగ్, రవి, పోరిక రమేశ్ నాయక్, గాంగునాయక్, ఉత్తర్‌కుమార్, రాజు, సతీష్, విష్ణు, సుభాశ్, భూక్య మంగులాల్, పోరిక మోహన్, తేజవత్ రూప్‌సింగ్, చంటి పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

మల్హర్/మొగుళ్లపల్లి/టేకుమట్ల: సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే ఆడపడుచులు ఇళ్ల ముందు రంగులతో ముగులు వేసి వాకిళ్లను అందంగా అలంకరించారు. ఆయా గ్రామాల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా నోములు నోచుకున్నారు. యువకులు, పిల్లలు ఆనందంగా పతంగులు ఎగరవేశారు. అలాగే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా దేవాలయాలు భక్తులతో కీటాకీటాలాడాయి. బసవన్నాల ఆటలతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులను వేశారు.



మొగుళ్లపల్లి: ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



తాడిచర్లలో ముగ్గు వేస్తున్న మహిళలు



మల్లారం అంజనేయ స్వామి ఆలయంలో నోములు నోస్తున్న మహిళలు



టేకుమట్లలో..

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

టేకుమట్ల: టేకుమట్ల ఎస్సైగా సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన గోగికారి ప్రసాద్ బదిలీ కాగా ఆయన స్థానంలో భూపాలపల్లి ఎస్సైగా విధులు నిర్వర్తించిన సుదాకర్ టేకుమట్ల ఎస్సైగా విధుల్లో చేరారు. కాగా, ఎస్సైని మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సంగి రవి, లింగంపెల్లి కిరణ్‌రావు, మాజీ సర్పంచ్ అడగాని రామారావు, చింతలపెల్లి స్వామిరావు, ఎలవేని రాజేందర్, బొల్లు సరోత్తం రెడ్డి, వంగ ప్రభాకర్, బోండ్ల మహేష్, ఈర్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సుస్మిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేసేవారు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న ఎస్సై, తదితరులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్‌పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాపు-రమ్య ఆధ్వర్యంలో బుధువారం ప్రారంభించారు. ఎస్సై చక్రపాణి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రెవెల్లి మమత, మెంగాని అశోక్, గండెసిరి సత్యనారాయణ, జానీ, పవన్‌శర్మ, శకీల్, బాబా, అరుణ్, మధుసూధన్, సంతోష్, శనిగరం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలి

- మండల ప్రత్యేకాధికారి వెంకటనారాయణ

కన్నాయిగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని మండల ప్రత్యేకాధికారి, ఈజీఎస్ ఏపీడీ వెంకటనారాయణ అన్నారు. ఈజీఎస్ ఏపీడీ, మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీఓ అనిత అధ్యక్షతన ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

సమగ్రంగా సర్వే నిర్వహించాలి

వాజేడు: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం చేపట్టే సర్వే సమగ్రంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారుల ముసాయిదా లిస్టు ఎంపిక చేస్తారని తెలిపారు.

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై మండల ప్రత్యేకాధికారి తుల రవి అధ్యక్షతన రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సన్నాహక సమన్వయ సమావేశాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

భోజన భారం

- అందని మధ్యాహ్న భోజన బిల్లులు
- పెరిగిన నిత్యావసర ధరలు
- ఇబ్బందులు పడుతున్న భోజన కార్మికులు



వంట చేస్తున్న భోజన కార్మికులు

వెంకటాపురం(కె): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ భారంగా మారింది. నెలల తరబడి మధ్యాహ్న భోజన పథకం బిల్లులు రాక పోవటంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 53 కాగా దాదాపు అందులో విద్యార్థులు దాదాపు 3522, జిల్లా పరిషత్ పాఠశాలలో దాదాపు 800 ఉంటారు. ఆరు నెలల బిల్లులు రావాలని నిర్వాహకులు వాపోతున్నారు. దీనికి తోడు నిత్యావసర సరుకులు, కోడి గుడ్ల ధరలు పెరగడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం తీవ్ర భారంగా మారింది. బిల్లులు సక్రమంగా రాక పోవటంతో మెడలో ఉన్న బంగారం సైతం తాకట్టు పెట్టి వండి పెట్టాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగునంగా విద్యార్థులకు మోను ప్రకారం పెట్టడం ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు విద్యార్థికి పాత ధర 5.45 పైసలు, కొత్త ధర 6.49 పైసలు, 6 నుంచి 8 వ తరగతి వరకు 8.17 పైసలు పెరిగిన ధర 9.20 పైసలు 9 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు 8.17 పైసలు ప్రభుత్వం కేటాయించింది. దినితో పాటు కోడి గుడ్డుకు రూ.5 చెల్లిస్తుంది. ఈ డబ్బులతో విద్యార్థులకు వంట చేసి పెట్టెందుకు అప్పులు చేయక తప్పటం లేదని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా మధ్యాహ్న భోజన కార్మికులకు పూర్తిస్థాయిలో నిధులు రాలేదన్నారు. కొంత మేరకు బిల్లులు, గౌరవ వేతనాల బిల్లు చేసి పంపించినట్లు తెలిపారు.

అప్పులు చేస్తున్నాం..



మధ్యాహ్న భోజన బిల్లులు సక్రమంగా రాకపోవటంతో విద్యార్థులకు అప్పులు చేసి వండి పెట్టాల్సి వస్తుంది. పెరిగిన నిత్యవసర ధరలతో భోజనం చేసి పెట్టడం కష్టంగా మారింది.

– జ్యోతి, మధ్యాహ్న భోజన కార్మికురాలు

బిల్లులు చెల్లించాలి



మధ్యాహ్న భోజనం వంటకు ప్రతీ నెల బిల్లులు చెల్లించాలి. ఆరునెలలుగా బిల్లులు రాక బంగారం తాకట్టు పెట్టి వంట చేసి పెట్టాల్సి వస్తుంది. అధికారులు బిల్లులు అందేలా చర్యలు చేపట్టాలి.

–నాగేశ్వరి, మధ్యాహ్న భోజన కార్మికురాలు

నాచారంలో వాలీబాల్ పోటీలు



బహుమతులు ప్రదానం చేస్తున్న దేవరాజు

మల్హర్: మండలంలోని నాచారం గ్రామానికి చెందిన చెవూరి దేవరాజు ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్గనైజర్ దేవరాజు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఆరు టీమ్‌లు వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. మెదటి స్థానంలో మల్లయ్యపల్లి టీమ్ విజయం సాధించగా, బీసీ కాలనీ సీనియర్స్ టీమ్ రెండవ బహుమతి, తృతీయ స్థానంలో ఎస్సీ కాలనీ సీనియర్ టీఎం విజయం సాధించనట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు నగదును బహుకరించినట్లు ఆయన చెప్పారు.